# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 04 / సంచిక : 11 / జూన్ - 2017 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

## బొటాక్స్ ఇంజక్షన్ ఇక నారాయణలో



### అంగవైకల్యాన్ని అడ్డుకునే బొటాక్స్ ఇంజక్షన్

● న్యూరోకాన్-17 సదస్సుకు హాజరైన జాతీయ స్థాయి న్యూరాలజి నిపుణులు

నేడు అత్యాధునిక వైద్యం అండతో అపురూప విజయాలు సాధిస్తున్నాం... వ్యాధిపై అన్ని దిక్కులనుండి విరిచుకు పడటమే ప్రధాన కారణం... ఈ క్రమంలో వచ్చిందే "బొటాక్స్" పక్షవాతం వలన వచ్చే కండరాల సమస్య.. చిన్నపిల్లలు అంగవైకల్యంతో నడవలేకపోవుట... చర్మం సాగిపోవటం వంటి సమస్యలను సమర్థంగా అడ్డుకొనే ఆధునిక (ఇంజక్షన్) సూది మందు గతం వరకూ మెట్రోసిటీలలోనే లభ్యమయ్యే ఈ నయా వైద్యం అందరికీ చేరువలో వున్న నారాయణ వైద్య శాలలో అందుబాటులో వుంది. అందుకే అటు వైద్యులలోనూ... ఇటు ప్రజలలోనూ... సంపూర్ణ అవగాహన తీసుకొని వచ్చేందుకు న్యూరాలజి అసోసియేషన్ ఆధ్వర్యంలో బొటాక్స్‌పై లైవ్ వర్క్ షాపు సదస్సును భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా నారాయణ హాస్పిటల్ నందు నిర్వహించారు.

"బొటాక్స్ ఇంజక్షన్" ప్రక్రియ ప్రారంభించిన కొద్ది రోజులలోనే ఆరోగ్యంలో స్పష్టమైన మెరుగుదల, కండరాలకు జవసత్వాలు సమకూరుట, నడకలో స్పష్టత, ఉత్సాహం పెరగడం, మానసికంగా.. శరీరం పునరుత్తేజం పొందే అనుభూతి కలుగుతుంది. అయితే ఆహార విహారాల్లో.. నిరంతర అప్రమత్తత, వ్యాయామ పద్ధతులను కొనసాగించడం వలన దీర్ఘకాల ఫలితాలు ఆస్వాదించవచ్చు.



పక్షవాతము, అంగవైకల్యముతో బాధపడుతున్న రోగులు సాధారణ స్థితికి చేరుకునేందుకు దోహదపడే బొటాక్స్ ఇంజక్షన్ ఇక నుండి నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులోకి వచ్చింది. ఇప్పటి వరకూ ముంబాయి వంటి మహానగరాలలో మాత్రమే ఈ బొటాక్స్ అందుబాటులో ఉండేది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా బొటాక్స్ పై లైవ్ వర్క్‌షాప్‌ను నెల్లూరు న్యూరాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ నందు జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో జాతీయస్థాయిలో 250 మందికి పైగా న్యూరాలజీ నిపుణులు, న్యూరాలజీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. నారాయణ హాస్పిటల్ న్యూరాలజీ విభాగంలోని ప్రొఫెసర్ డా॥ ఎస్.ఎస్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్ జరిగింది.

**బొటాక్స్ ఇంజక్షన్ ఎవరికి వేస్తారు :** పక్షవాతము వలన కండరాలు బిగుసుకుని పోయిన వారికి, చిన్నపిల్లలలో పుట్టుకతో అంగవైకల్యము కారణంగా నడవలేనటువంటి వారికి, చాలా కాలంగా తీవ్రమైన మైగ్రేన్ తలనొప్పితో బాధపడే వారు, ముఖము పై చర్మము ఒక వైపునకు లాగి ఉన్నవారికి, వయస్సుతోపాటు వచ్చే చర్మ ముడతలు తొలగించుకోవాలి అనుకునేవారికి, (ముఖ్యంగా సెలబ్రిటీలు వారి వయస్సును దాచుకునేందుకు బొటాక్స్ వేయించుకుంటారు) ఈ బొటాక్స్ ఇంజక్షన్ ఉపయోగపడుతుంది.

**ఈ బొటాక్స్ ఇంజక్షన్ ఎవరు వేస్తారు :** ఈ బొటాక్స్ ఇంజక్షన్‌కు న్యూరాలజిస్ట్‌లు ప్రత్యేక శిక్షణ ద్వారా నైపుణ్యం పొందిన వారు మాత్రమే ఇంజక్షన్ వేయగలరు. ఈ వర్క్‌షాపు ద్వారా అలాంటి ప్రత్యేక నైపుణ్యతను ప్రత్యక్షంగా న్యూరాలజిస్ట్‌లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో ప్రత్యేక నైపుణ్యతను డా॥ ఎస్.ఎస్ సంపత్ కుమార్ కలిగివుండడం విశేషం.

**ఈ బొటాక్స్ ఇంజక్షన్ ఎలా వేయించుకోవాలి :** పై సమస్యలు కలిగిన వారు నారాయణ న్యూరాలజీ విభాగంలోని ప్రొఫెసర్ సంపత్ కుమార్‌ను సంప్రదించవచ్చు. ఈ ఇంజక్షన్ సంవత్సరంలో రెండు లేక మూడుసార్లు వేయించుకుని, క్రమం తప్పకుండా ఫిజియోథెరపి చేయడం ద్వారా రోగి సాధారణ స్థితికి రాగలరు.

**ఈ వర్క్‌షాపు ద్వారా ప్రయోజనాలు :** ఈ వర్క్‌షాపు ద్వారా సుమారు 250 మందికి పైగా న్యూరాలజిస్ట్‌లకు, న్యూరాలజి వైద్య విద్యార్థులకు శిక్షణ మరియు అవగాహన కల్పించారు. ఈ వర్క్‌షాపు ద్వారా నారాయణ హాస్పిటల్ యాజమాన్యం సంబంధిత రోగుల సౌకర్యార్థం ఆరు నెలలపాటు కేవలం ఇంజక్షన్ ఖర్చుతో బొటాక్స్ వేసేందుకు వెసులుబాటు కల్పించడమే కాకుండా ఈ వర్క్‌షాపు నందు 24 మంది రోగులకు ఉచితంగా బొటాక్స్ వేయించారు.

డా॥ ఎస్.ఎస్ సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు ద్వారా అరుదైన అవకాశాన్ని జిల్లా ప్రజలు పొందారు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. వీరనాగి రెడ్డి, ఇన్‌ఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్, సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డి, డా॥ పి.ఎస్ రెడ్డి, డా॥ అనిల్ కుమార్, డా॥ గోర్తిలు పాల్గొన్నారు.

## విశేషవైద్య సేవలకు అందిన గౌరవం



### డా॥ పావులూరి శ్రీనివాసరావుకు "వైద్యరత్న" పురస్కారము

నారాయణ హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డా॥ పావులూరి శ్రీనివాసరావుకు సుమన్ ఆర్ట్ థియేటర్స్ వారు వైద్యరత్న అవార్డును "డాక్టర్స్ డే" సందర్భంగా అందజేశారు. హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు డా॥ కొణిజేటి రోశయ్య గారు మరియు ప్రముఖ వైద్యులు పద్మశ్రీ డా॥ కాకర్ల సుబ్బారావు గార్ల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు.




ప్రతీ సంవత్సరము వైద్యరత్న అవార్డును సుమన్ ఆర్ట్ థియేటర్స్ వారు వైద్యరంగంలో విశిష్ట సేవలందించిన వారికి ప్రధానం చేస్తారు. ఈ సంవత్సరం 2017కు గాను ప్లాస్టిక్ సర్జరీ విభాగం నందు హైదరాబాద్ మరియు నెల్లూరు నగరములందు సుమారు 3000 నుంచి 4000 మందికి సేవలందించి, ముఖ్యంగా నెల్లూరు నగరమునందు అతి తక్కువ కాలంలో (2 సం॥లలో) 2000

(మిగతా 4వ పేజీలో...)


2వ పేజీలో... క్రమం తప్పని యోగ / ఉచిత న్యూరో సర్జరీ
3వ పేజీలో... శస్త్ర విజయం / ముక్కు సైనస్ సమస్యలు
4వ పేజీలో... తెలుసుకుందాం / కొత్త బలగం
5వ పేజీలో... స్పందన / ప్రశ్న సమాధానం
6వ పేజీలో... వైద్య ఆచార్య / సంక్షిప్త సమాచారం





## వైద్య ఆచార్య



పేరు : డా॥ చదలవాడ రమామణి

స్వస్థలం : మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

ఎంబీబీఎస్ : కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు (1979)

డి.జి.ఓ : కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు (1982)

ఎం.డి : కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు (1990)

అవార్డులు : ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో కర్నూలు జిల్లాలోని పభుత్వ ఆసుపత్రిలో అందించిన ఉత్తమ సేవలకు గాను ఆగస్టు 15వ తేది 2007వ సంవత్సరంలో ప్రభుత్వంచే అవార్డు ప్రదానం. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో కర్నూలు మెడికల్ కాలేజిలో అందించిన ఉత్తమ సేవలకు గాను ఆగస్టు 15వ తేది 2011వ సంవత్సరంలో ప్రభుత్వంచే అవార్డు ప్రదానం.

అనుభవం : అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ గా ప్రొఫెసర్ ఇన్‌ఛార్జ్‌గా కర్నూల్ మెడికల్ కాలేజిలో 1990 నుంచి 2012 వరకు ప్రొఫెసర్ & హెచ్‌వోడిగా శాంతిరామ్ మెడికల్ కాలేజి, నంద్యాలలో 2012 నుంచి 2017 జనవరి వరకు. 3 సంవత్సరాలు FOGSI ప్రెసిడెంట్‌గా.

ప్రస్తుతం : ప్రొఫెసర్‌గా నారాయణ హాస్పిటల్ నెల్లూరులో

ప్రసంగం : పలు జాతీయ, రాష్ట్రీయ సదస్సులలో

సభ్యత్వం : FOGSI, IMA, లలో జీవితకాల సభ్యులు.


ఎంతో మంది
నవమాసాల తల్లులు...
అప్పుడే గర్భం దాల్చిన అమ్మలు...
మొదటిసారి
తల్లి అయిన అమ్మాయిలు...
ఆరోగ్యవంతమైన బోసినవ్వులు
పూయిస్తున్న చిన్నారులు...



అందరి ఇంట
ఆనందాలమూట,
అందరినోట
ఒకే మాట...

నారాయణ మాతృసేవా పథకం

అమ్మతనానికి కమ్మనైన పథకం

పూర్తి వివరములకు సంప్రదించండి
Cell : 9490166055


## నారాయణ వైద్యశాలలోని విభాగాలు

NAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

- పడకలు : 1,440
- ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
- ప్రత్యేక విభాగాలు : 25
- ఆపరేషన్ థియేటర్లు : 23
- బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
- ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్,
- స్పెషల్, డీలక్స్ రూములు

### సంప్రదించవలసిన అధికారులు

- డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)
- డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
- డా॥ విజయమోహన్ రెడ్డి చెన్నా రెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
- డా॥ శ్రీరామ్ సతీష్ (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
- డా॥ డి. రామ్మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
- సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)

### స్పెషాలిటీ విభాగాలు

- సాధారణ వ్యాధులు
- శస్త్ర చికిత్సలు
- కీళ్ళు, ఎముకల చికిత్స
- అత్యవసర చికిత్స
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
- చిన్నపిల్లల వ్యాధులు
- కంటి వ్యాధులు
- శ్వాసకోశవ్యాధులు
- చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
- చర్మవ్యాధులు
- మానసిక వ్యాధులు
- దంత వ్యాధులు
- రేడియాలజి
- అనస్థీషియా

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

- గుండె సంబంధిత వ్యాధులు
- గుండె శస్త్రచికిత్సలు
- మెదడు నరాల చికిత్సలు
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
- కిడ్నీ వ్యాధులు
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
- ఎండో క్రైనాలజి
- ఉదరకోశ వ్యాధులు
- ఉదరకోశ శస్త్రచికిత్సలు
- ప్లాస్టిక్ సర్జరి
- నియోనెటాలజి